# మీ జీవమేపాటిది

## What is Your Life

**వాక్యభాగము:** యాకోబు 4:7-12.

**ఎ. ఉపోద్ఘాతము:**

ఈ వాక్యభాగమును బైబిలులోని అనేక అంశములకు అన్వయించవచ్చును. యాకోబు ఈ పత్రికలో పరిచయం చేసిన అంశాలన్నీ అతని మనస్సులో ఉండిఉండవచ్చును. పాత నిబంధనలో మనుష్యులతో దేవునికి ఉన్న సంబంధమును గూర్చి "దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును," అది ఎలా నేది దేవునికి సంబంధించిన కథ (యాకోబు 4:6; 1 కొరింథీ. 10:11). దేవుడు సర్వశక్తిమంతుడు, కాబట్టి ఆయన యెదుట మనలను మనం తగ్గించుకోవాలి. అనేక మంది, యేసుక్రీస్తును తమ ప్రభువుగా, రక్షకుడిగా అంగీకరించని వారు కూడ "ఆమేన్" అని చెబుతారు. మేము "దేవుడు లేడని చెప్పువారము" అని చెప్పకొను నాస్తికులు కూడ దేవుడు సృజించిన భౌతిక ప్రపంచము యెదుట తమ్మును తాము లోబరచు కొంటారు. క్రైస్తవులు చేయ వలసిన విధముగానే, వారు కూడ వారిలో సృజింపబడిన సహజ అవసరతలను ఎలా తృప్తిపరచుకోవాలో నేర్చుకొనుటలో తమ్మును తాము ఆ క్రమానికి లోపరచుకొంటారు. అయితే "దీనులకు కృప" అను వేదాంతాన్ని లేక బోధను నాస్తికులు, అవిశ్వాలు అంగీకరించరు. కొన్ని సార్లు క్రైస్తవులలో కూడ దీనత్వము యొక్క నైతికతతో సమస్య వస్తుంది, అయినప్పటికి, మనమింకా పరిశుద్ధాత్మ సహవా సములో దేవుని కృప మనతో ఉండాలని కోరుకొంటాము. మన గత పాఠములో ఈ పరిస్థితినే యాకోబు వివరించాడు- అదే ద్విమనస్తత్వము (యాకోబు 1:8; 4:8, 17).

క్రిందివ్వబడిన సందర్భములో మనం ఈ పాఠంలోని వాక్యభాగాన్ని చదువుతాము. వారిలో వారు పోట్లాడుకొని కొట్టుకొంటున్న సంఘ సభ్యుల కొరకు యాకోబు "మొదటి ప్రాముఖ్యమైన" జవాబును ఇస్తున్నాడు (యాకోబు 4:1). అతని చిన్న జవాబు "దేవునికి లోపబడియుండుడి." వారి సహజ అవసరతలకు తృప్తినిచ్చు జీవ నియమములను వారు వెంటాడలేదని మన గత పాఠములో సూచించబడినది. దేవుని ద్వారా ఇవ్వబడిన వారి అవసరతలను తృప్తిపరచుకొనుటకు వారి ప్రశ్నలన్నిటికి నైతిక జవాబు నిచ్చుదేవుని ప్రణాళికను వారంగీకరించక పోవటం వలన నిరుత్సాహ దాడులతో ఇబ్బందిపడుతు న్నారు (మత్తయి 6:34).

ఈ పాఠము యొక్క శీర్షిక యాకోబు యొక్క అలంకారిక ప్రశ్నలలో ఒకటైన "మీ జీవమే పాటిది?" (యాకోబు 4:14). ఈ ప్రశ్నకు జవాబిచ్చుట కొరకు మనము ఇంతకు ముందు పాఠమును అర్థం చేసికొనవలసిన అవసరం ఉంది. మానవ సహజ అవసరతలు మనలోనే అధికంగా కోరే స్వభావం కలిగి ఉంటాయి; వాటిని మనం "శుభవార్త" లేక "సువార్త" అను శీర్షిక క్రింద ఆలోచించ వచ్చును. పౌలు, బర్నబాలు అన్యులైన శ్రోతలను ఎదుర్కొన్నప్పుడు, అన్యులకు దేవుడు తెలియ నప్పటికి, దేవుడెలా వారి ఆహారం కొరకైన అవసరతలు తీరుస్తున్నాడో తెలుపుటే వారి సువార్త సందేశము (అపొ. కార్య. 14:17).

మన శరీరముల భౌతిక భద్రత కొరకు ఏది తృప్తినిస్తుందని మనమనుకొంటామో దానియందు మానవులు విశ్వాసముంచుతారు. మన ఆహారం కొరకు దేవుడు ధాన్యము, ఫలములు మరియు కూరగాయలను పుట్టించు విత్తనాలను సృష్టించినాడని క్రైస్తవులు సర్వశక్తుడైన దేవుని యందు విశ్వాసముంచుతారు. ఇతరులు ఆహారము కొనుటకు కావలసిన ధనమునందు విశ్వాసముంచు తారు. వీరిలో ఒక వర్గాన్ని యాకోబు "ధనవంతులు" అని గుర్తించాడు (5:1). మన ఆహారము, వస్త్రములు మరియు నివాసమును గూర్చి దేవుడు మన పట్ల సమాన అక్కర కలిగియున్నాడని యేసుప్రభువు మనకు నమ్మికనిచ్చాడు (మత్తయి 6:25). అయినప్పటికి, క్రైస్తవుల తండ్రియైన దేవుడు మన ఉన్నతమైన అవసరతలను గురించి అధికమైన అక్కర కలిగియున్నాడు.

మన ఆత్మయొక్క ఉన్నతమైన అసవరతలు మహిమ, ఘనత మరియు భద్రత. మనం మాట్లాడుతుంది దేవుని యొద్ద నుండి మన భౌతిక శరీరములలోనికి వచ్చిన మన ఆత్మలను గూర్చి. ఈ ఆత్మలు ప్రస్తుతం మనమెలా ఉన్నామో అలా అభివృద్ధి చెందినవి. చివరిలో మనమెలా ఉంటామో అలాగే తిరిగి దేవుని యొద్దకు వెళతాయి. మన ఆత్మలు దేవుని స్వరూపములో రూపింపబడినవి కాబట్టి (యాకోబు 3:9), మనం మన ఉన్నత అవసరతలైన మహిమ, ఘనతను తేలికగా అర్థం చేసికొంటాము. దేవుడు తన రాజ్యములో కుమారులుగా ఉండుటకు మనలను సృజించటంవలన, మనలో ఆయన సాంఘిక అంగీకారము అను దృఢమైన అవసరతలను సృష్టించాడు. మనకు ఏ విధమైన ఘనత ఇవ్వబడినదో దానిలో సాంఘికముగా అంగీకరించబడుటే, మహిమ యొక్క నిర్వచనము. మన అవరతలన్నీ తృప్తిపరచబడక పోయినట్లయితే లేక తృప్తిపరచ బడతాయి అను నిరీక్షణ లేకపోయినట్లయితే, వాటిలో ఒక అవసరతకు సరైన తృప్తిని మనం పొందలేము. కొన్ని ప్రత్యేకమైన అవసరతలతో సిద్ధపరచబడిన దేహములో మనం నివసించుట వలన, మన పూర్తి మానవత్వము యొక్క సంతృప్తి కొరకు మనం అభ్యసించు లేక నేర్చుకొను వ్యూహ రచనా పద్ధతులలో ఇవి కూడ కలిసి ఉంటాయి (హెబ్రీ. 4:12, 13). "మీ జీవమేపాటిది?" అను ప్రశ్నకు యేసు, జవాబును మనకు బోధించి, చూపించినాడు. నీ, నా జీవితము ఏ పాటిది అను ప్రశ్నకు జవాబు: తెలిసో, తెలియకుండానో, ఆదామునందున్న ప్రజలందరికి సహజ అవస రతల యొక్క తృప్తి, బలవంతముగా తృప్తిపరచబడుతుంది. ఈ అవసరతలకు మనకేది తృప్తిని స్తుందో దానిని మన కనుగ్రహించుటకు, మన ప్రియమైన సృష్టికర్తయైన దేవుడు ఎల్లప్పుడూ సమ ర్పించుకొనియున్నాడు. వారి సహజకోరికలు తృప్తిపరచుకొనుటకు, మానవ జ్ఞానము పైనో లేక "రాతి దేవుళ్ళపైనో" ఆధారపబడిన ప్రజలకు పౌలుగారి సందేశం ఇది(అపొ. కార్య. 17:24-28).

**బి. పాఠము:**

మన గత పాఠమునుండి (యాకోబు 4:1-6) ఈ పత్రిక యొక్క గ్రహీతలైన కొందరి క్రైస్తవుల ఆత్మీయ స్థితిని యాకోబు ఎలా వివరించినాడో పునర్విమర్శచేద్దాము. ఇది మనకు అవసరం ఎందుకంటె, వారి సమస్యకు ఈ పాఠము జవాబుగా ఉంటుంది కాబట్టి, ఈ వాక్య భాగాన్ని మనం అర్థం చేసికొనవలసిన అవసరం ఉంది. నియమమేమంటే, మనం మొదటి సమస్యను అర్థం చేసికోనంత వరకు దేవుని వాక్యంలోని దైవిక జవాబునులను మనమర్థం చేసికొనలేము.

**యాకోబు 4:1.** వారు యుద్ధములు చేస్తున్నారు, పోరాడుతున్నారు. వారి నాలుకలు నరకంచేత చిచ్చుపెట్టబడును (యాకోబు 3:2-6). ఇది బయటి ప్రోద్బలము వలన జరిగినది కాదు. అది సంఘములోని ఇతర సభ్యుని వలన జరిగినదికాదు. పోరాట ములో పాల్గొనిన ప్రతి వ్యక్తి యొక్క మనస్సు, హృదయం మరియు మనస్సాక్షిలో అభివృద్ధి చెందినస్థితి అది. వారి స్వంత హృదయము, మనస్సు యొక్క స్థితినుండి పుట్టిన అతని/ఆమె సొంత ప్రవర్తనతో వారి మనస్సాక్షి అంగీకిరంచటం లేదు. లోకములో నివసించు మనిషి యొక్క అంతరంగ సంక్షోభం ఇది. దేవుడు మనలను ఎందుకు, ఎలా సృజించినాడో దాని తృప్తికొరకు, ఆయన చిత్తము "మంచిది, సంతోషం కలిగించునది మరియు సంపూర్ణమైనది" అని క్రైస్తవులు తెలిసికొన్నప్పుడు, మన ప్రవర్తనలో ఆయన చిత్తాన్ని నిరాకరించినట్లయితే, మన మంచి చెడుల జ్ఞానముపై ఆధారపబడి (రోమా 12:2, 9, 21) మన మనస్సాక్షి మనమీద దోషారోపణ చేస్తుంది. ఇద్దరు ముగ్గురు క్రైస్తవులు ఒక పనిమీద ఉన్నప్పుడు వారు ఒకరితో ఒకరు వాధించుకొని పోట్లాడుకునే వారు. వారు అలా చేయాలని అనుకోరు, బహుశా వారలా ఎందుకు చేస్తున్నారో తెలియ కుండానే-వారలా చేసి ఉండవచ్చును. క్రైస్తవులు దోషారోపణ కలిగిన మనస్సాక్షితో జీవితాన్ని వెంటాడ ప్రయత్నంచేసినప్పుడు, వారు వారి స్వాధీనములో ఉండరు. వారు, దోషారోపణ నెదుర్కొంటున్న వారి పాపము యొక్క ఆధీనములో ఉంటారు (యాకోబు 1:13-15; యోహాను 8:34; 2 పేతురు 2:19).

"కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివారికి పాపము కలుగును" యాకోబు 4:17 అని యాకోబు ప్రకటించినాడు. నిజంగా మంచిని చెడు అని నమ్ము వారికి అలా జరుగుతుంది. (1 కొరింథీ. 8:4-13; రోమా 14:23). క్రైస్తవులు పరిశుద్ధమైన మనస్సాక్షిని బట్టి అతిశయించాలి. అయితే దేవుని పక్షముగా మన కొలమానం ఏది మంచి, ఏది చెడు అని ఎరిగిన స్థాయిలో మనముండాలి (2 కొరింథీ. 1:12; ఆది. 3:22).

ఏది మంచో, ఏది చెడో ఎరుగు శక్తిని పొందుటకు సాతాను ఇవ్వజూపిన అవకా శమును హవ్వ తిరస్కరించలేదు. మీరు దేవతలవలె ఉందురని సాతాను వారికి చెప్పాడు. మానవజాతికి సాధించాలన్న సహజకోరిక ఉంటుంది. హవ్వ దేవుని చిత్తము నకు విధేయత చూపలేదు. మానవులు సరిగా వినియోగించలేనిది, దేవుడు మాత్రమే ఎరిగిన దానిని హవ్వ సాధించచూచింది. ఆమె మోసపరచబడినది (2 కొరింథీ. 11:3). ఆదాము తన భార్య మాట విన్నాడు కాబట్టి, వారి పిల్లలకు మంచి చెడుల తెలివి వచ్చింది. మన అందరం ఆదాము పోలికను ధరించి, ఆదాము నుండి వచ్చినందువలన మనందరం మంచి చెడులు ఎరిగిన శక్తిని పొందాము (ఆది. 3:17; 1 కొరింథీ. 15: 48, 49). మనము "జీవ వృక్షము"నకు తిరిగి వెళ్ళలేము కాబట్టి, మనం జీవించినంత కాలము మంచి చెడులను గూర్చి మరి ఎక్కువ జ్ఞానం కలిగి ఉండాలి (ఆది. 3:14). మన విశ్వాసపు దీర్ఘకాలిక కేంద్ర బిందువైన క్రైస్తవుల నిరీక్షణ "జీవవృక్షము"నకు తిరిగి చేరటం (ప్రకటన 22:2). "మీ జీవమేపాటిది?" అను ప్రశ్నకు జవాబు జీవవృక్షమే.

సాతానుడు ఏదెను తోటలో ఎంత చురుకుగా ఉన్నాడో నేడు కూడ అంతే చురుకుగా ఉన్నాడని దయచేసి గమనించుము (1 పేతురు 5:8). అతని మార్గాలు ఇప్పుడు కూడ అదే విధముగా ఉన్నాయి. అతడు స్వభావరీత్యా అబద్ధికుడు అయినప్ప టికి, వాడు అప్పుడు ఇప్పుడు కూడ నేర్పరియైన అమ్మకందారుడు (salesperson) (యోహాను 8:44). యేసు యొక్క ఆహార అవసరతను తృప్తిపరచుకొనుటకు సాతానుడు అవకాశాన్ని ఇవ్వజూపినప్పుడు, యేసు ఏమి చేశాడో మనమది చేయాలి; ఆయన వాడు ఇవ్వజూపిన దానిని తిరస్కరించాడు. "అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును" యాకోబు 4:7.

దేవుడు మనలో సృజించిన అవసరతలకు సంబంధించి సాతానుడు ప్రజలనెలా మోసపుచ్చుతాడో హవ్వ గమనించలేక పోయింది. మన పరలోక తండ్రి యొక్క రాజ్య మును ఆయన నీతిని వెదకినట్లయితే, దేవుడు మనలో ఉంచిన అవసరతలకు తృప్తిని పొందుతామని యేసు మనకు చెప్పారు (మత్తయి 6:28-34). దేవుడు ఇచ్చిన పద్ధతి ఎలా మన అవసరతలను తృప్తిపరుస్తుందో మనం ఎల్లప్పుడూ అర్థం చేసికొనలేక పోవచ్చును, అయితే మనమాయన పద్ధతి నందు విశ్వాసముంచవలెను. ఆయన మన లను సృజించినాడు. ఆయన కుమ్మరి, మనము మట్టి (రోమా 9:20, 21). "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" యాకోబు 4:10 అని యాకోబు చెప్పాడు. యేసు క్రీస్తు స్వరూపములోనికి ఆయన మనలను మలుస్తాడు (రోమా 8:29).

**యాకోబు 4:2,3** వారి అంతరంగ పోరాటం కోపాన్ని పుట్టిస్తుంది. కోపదారి, ప్రజా హంత కుడయ్యే అవకాశం ఉంది. కోపదారి యొక్క నాలుక సంఘములో, గృహములో మరియు సమాజములో ఉన్న సహవాసాన్ని నాశనం చేస్తుంది. కోపదారులు వారు కోరుకున్న సహవాసాన్నే నాశనం చేస్తారు. సహవాసం కొరకు మనము దృఢమైన సహజ కోరికను కలిగియున్నాము. చిన్న పిల్లలు కళ్ళుతెరిచి సంగతులు గుర్తించేటప్పుడు వారు సాంఘికముగా కలిసిఉండుటకు వారికి

ఒకరు కావలసి ఉంటుంది. వారి తలి దండ్రులు వారి పిల్లల భద్రత అవసరతల కొరకు శాంతియుతమైన పరిసరాలను కూడ కల్పించాలి. లేకపోతే వారి పిల్లలు వారిని స్నేహితులుగా ప్రేమించరు. ఈ అవ సరతలు ప్రజలను ఎప్పటికి విడిచిపోవు.

ప్రజలు తమ స్నేహితులు అనుకొనిన వారి వలన నిరంతరం తిరస్కరింపబడుతున్నట్లయితే, వారు తరచుగా కోపపడతారు. సామూహిక హత్యలు చేసేటందుకు వారి కోపము వారిని నడిపిస్తుంది. యుద్ధములో పోట్లాడుటకు ప్రజలలో నుండి సైన్యమును సమకూర్చుకొనుటకు దేశనాయకులు గర్వము మరియు కోపము మీద ఆధారపడతారు (మత్తయి 5:21-26). తిరస్కరించబడటం వలన మనలో కోపవైఖరులు అభివృద్ధి చెందినప్పుడు, "నేను తప్పు వ్యక్తుల యొక్క స్నేహాన్ని కోరుకుంటున్నానా లేక నేను సాంఘికముగా అంగీకరింపబడని లక్షణం కలిగియున్నానా?," "సహవాసం కొరకైన నా అవసరతకు తృప్తిని పొందుటలో నేను ప్రయత్నించిన మార్గమును మార్చు కొనవలసిన అవసరం ఉందా?" అని మనలను మనం ప్రశ్నించుకోవాలి. ఈ ప్రశ్నలకు జవాబును పొందుట కొరకు క్రైస్తవులు" పై నుండి వచ్చు జ్ఞానము" అవసరమైయున్నారు. ప్రజల ప్రవర్తనను ధ్యానించమని దేవుని జ్ఞానం మనకు చెబుతుంది. వారిలో వారు సమాధానం కలిగియున్న ప్రజలను మన స్నేహితులుగా ఎన్నుకోవాలి (యాకోబు 3:13, 18). ఈ ప్రజలు, వారి అవసరతలకు తృప్తిని ఎలా కనుగొనవచ్చునో తెలిసికొనుటలో దేవుని జ్ఞానాన్ని ఉపయోగిస్తారు, లేకపోతే, వారిలో వారు సమాధానము కలిగినవారై ఉండరు. సరైన ఉద్దేశముతో మనము అడిగినప్పుడు, దేవుడు తన జ్ఞానమును మనకు అనుగ్రహి స్తాడు (యాకోబు 1:5-8; 4:3). మన అవసరతల తృప్తి కొరకు లోక జ్ఞానము వైపు తిరగిన క్రైస్తవులకు యాకోబు ఒకే ఒక మాట చెబుతున్నాడు. దైవ చిత్తానుసారమైన దుఃఖముతో మన హృదయంలో మారుమనస్సు పొందవలసిన అవసరం ఉంది (2 కొరింథీ. 7:10).

> *దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును. పాపులారా, మీ హృదయ ములను పరిశుద్ధపరచుకొనుడి. వ్యాకులపడుడి, దుఃఖపడుడి, యేడువుడి, మీ నవ్వు దుఃఖమునకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి.* *యాకోబు 4:8, 9*

**యాకోబు 4:4.** యాకోబు సంబోధించిన సంఘ సభ్యులలో కొందరు వ్యభిచారం చేసే ప్రజలున్నారు. లైంగిక సంబంధమైన వ్యభిచారమును గురించి ఆయన మాట్లాడటం లేదు. క్రైస్తవులు, వారి సాంఘిక అంగీకార అవసరతను తృప్తిపరచుకొనుటకు వెదకునప్పుడు, దేవుని స్నేహితులైన ప్రజలతో సహవాసం చేయాలని కోరుకొంటారు. మన సృష్టికర్తయైన దేవునితో సహవాసం చేయుట వలన మన సాంఘిక సహవాస పరిధి గొప్పగా అభివృద్ధి చెందుతుంది. యాకోబు ప్రాథమిక సంబంధమును గూర్చి స్పష్టముగా మాట్లాడుతున్నాడు. ప్రాథమిక సంబంధములో మనం ఒకరితో ఒకరం పంచుకొంటాము. కుటుంబాలు ఎలా ఉండాలో అలా ఉంచేది ప్రాథమిక సంబంధాలే. ఇప్పుడీ సమయములో మరియు నిత్యత్వములో దేవుని కుటుంబము అలాగే ఉంటుంది (హెబ్రీ 2:9-15; 1 పేతురు 1:22, 23). ఇది ఒక అన్యోన్య సంబంధము. మనమింకా ఒకరితో ఒకరము మరియు దేవునితో మన పాపములను ఒప్పుకొనవచ్చును (యాకోబు 4:4; 5:16).

బహుశ మనం లోకంలోని ప్రజలతో కూడ స్నేహపూర్వకముగా ఉంటాము. ఎందుకంటే, వారి ఆత్మలు కూడ దేవుని దగ్గర నుండి వచ్చినవని, మరియు అవి మొదటిగా దేవుని స్వరూపములో ఉన్నవని మనమెరుగుదుము. మనం వారికి సహాయం చేయాలని కోరుకొంటాము. దేవుని రాజ్యములో "జీవమేపాటిదో" చిన్నపిల్లలు మనకు చూపిస్తారు (మత్తయి 18:1-4). అయినప్పటికి, బయటి వారితో మన సంబంధం రెండవ దశలో స్నేహపూర్వకంగా ఉంటుంది. వారితో మనకు అన్యోన్య సంబంధం ఉండదు ఎందుకంటే, మన సహజ అవసరతలను తృప్తిపరచుకొనుటలో వారితో మనకు సమాన దృక్పథం ఉండదు. మంచి చెడులను గూర్చిన ఒకే నిర్వచనం వారితో మనకుండదు. మనం ఒకరితో ఒకరం మరియు దేవునితో నిత్య స్నేహితులుగా ఉండు లక్ష్యాన్ని పంచుకోము. సంఘములోని సభ్యులు క్రీస్తు శరీరమంతట ఒకరితో ఒకరు ప్రాథమిక సంబంధాన్ని ఆనందించనప్పుడు, వారు యుద్ధాలు చేస్తారు; పోరాడుతారు; ఒకరినొకరు నిందించుకొంటారు. వారు ఒకరిపై ఒకరు తీర్పరులవుతారు. ఈ పాఠము కొరకైన వాక్యభాగము 4:11, 12ను చూడండి.

**యాకోబు 4:5.** ఈ వచనములో యాకోబు ఉపయోగించిన "ఆత్మ" అను మాటకు కొంత మంది ప్రజలు రెండు ఆలోచనలలో ఒక దానిని ఇవ్వజూపుటకు కారణ మవుతుంది. కొందరు అతడు మానవ ఆత్మను సూచించాడు అంటారు; ఇతరులు పరిశుద్ధాత్మ అంటారు. అయితే యాకోబు తన మనస్సులో ఒక ఆలోచనే కలిగిఉంటాడు. మొదటి ఉద్దేశము సాధారణ పరిశీలన లేక ఈ పత్రిక గ్రహీతలలో కొందరిని గూర్చిన వాస్తవమై ఉంటుంది. ప్రజలు సాధారణముగా "మత్సరపడునంతగా" వారిలో ఆత్మ కలిగి ఉంటారు. ఈ సమస్య కొంతమంది సభ్యులలో ఉన్నట్లు కనిపిస్తుంది. మరో ప్రక్క, విశ్వాసులైన క్రైస్తవులలో సహవాసముగా నివసించు దేవుని పరిశుద్ధాత్మను గూర్చి యాకోబు మాట్లాడినట్లయితే, మనం ఆయన ప్రసన్నతను మనతో కలుపు కొనవచ్చును. లోక రాజ్య ప్రజలతో సహవాసము చేయుటవలన దేవునికి స్నేహితుడుగా ఉండకుండ పూర్తిగా బయటకు ఎలా వెళ్ళిపోయారో అర్థం చేసికొనుటకు ఇది సహాయ పడుతుంది. వాస్తవముగా, "దుష్టసాంగత్యము మంచినడవడిని చెరుపును," అలా గయితే, మన నోటికి కళ్ళెము పెట్టుకొనుటకు మరియు లోకం ద్వారా చెడిపోకుండ మనలను మనం కాపాడుకొనుటకు మంచి సాంగత్యము మనకు సహాయం చేస్తుంది (1 కొరింథీ. 15:33; యాకోబు 1:26, 27). పరిశుద్ధాత్ముడు విశ్వాసులైన క్రైస్తవులతో సహవసిస్తాడు, మన స్నేహితుల పరిధిలో మనమాయనను ఉంచుకొనుటకు ఇష్టపడు

తాము (అపొ. కార్య. 5:32; 2 కొరింథీ. 13:14). ఈ విధముగానే మనము కూడ మన తండ్రియైన దేవునితో, మన ప్రభువైన యేసుక్రీస్తుతో సహవాసమును ఆనందిస్తాము (1 యోహాను 3:21-24).

**యాకోబు 4:11, 12.** యాకోబు 4:1-10లో ఇచ్చిన దృశ్యాన్ని దగ్గరగా చూచుటకు ఈ పరిచ్ఛేదము (paragraph) యొక్క ఆలోచన ఉద్దేశింపబడి ఉండవచ్చును, మరియు 4:13-17లోని అతని ఉద్దేశమునకు ఇది మారుతున్న పరిచయముగా కూడ ఉపయోగపడవచ్చును. మనం పత్రికలు చదువుతుండగ ఒక ఆలోచన నుండి మరొక ఆలోచనకు కదులుతూ ఉండాలి. "ఈ విధముగా మనము గ్రంథకర్త యొక్క 'ఆలోచనా సరళిని' అనుసరిస్తాము.

"గ్రహీతలకు ఏమి తెలుసో మనకది తెలియాలి" అనునది పత్రిక చదువుటలో మరొక బైబిలు సంబంధ వ్యాఖ్యాన సూత్రము, కాబట్టి 4:11, 12ను మనము చదివి స్పష్టముగా అర్థం చేసికొనక ముందు, నూతన నిబంధన యొక్క చట్టమును గూర్చి సంఘ సభ్యులకు ఏమి బోధింపబడినదో దానిని తెలిసికొనవలెనని కోరుకోవాలి. పది ఆజ్ఞల రూపములో దేవుడు మోషే కిచ్చిన ధర్మశాస్త్రము, వారి మనస్సులలో హృద యములలో దేవుని ద్వారా జీవనియమాలు వ్రాయించుకొనిన క్రైస్తవుల ద్వారా ఎలా నెరవేర్చబడినదో మనం అర్థం చేసికొనవలసిన అవసరం ఉంది. మత్తయి 5:17-20లో యేసు ఏమి ప్రకటించినాడో దానిని గూర్చిన అవగాహన యాకోబు పత్రిక గ్రహీతలకు ఉన్నదని యాకోబు నమ్మాడు. మనమర్థం చేసికొనలేకపోయినట్లయితే, మనం కొన్నిటిని చిక్కించుకొనవలసిన అవసరం ఉంది. యాకోబు 2:8-13 యొక్క మన ధ్యానములో ఇది క్లుప్తముగా చర్చించబడినది. ఈ వాక్య భాగములో యాకోబు మాట్లాడిన రెండు నియమాలను లేక చట్టాలను మనం స్పష్టముగా చెప్పవలసిన అవసరం ఉంది. ఇది మనము మత్తయి 22:34-40 మరియు రోమా 8:1-4; 13:8-10 చదువు టకు సహాయపడవచ్చును.

మత్తయి 5:21-48లో యేసు బోధలతో జమ చేయబడిన లేఖనాల యొక్క మన ధ్యానం నుండి, పది ఆజ్ఞలలో కొన్ని ఎలా నెరవేర్చబడినవో, మొదటి శతాబ్దములో సంఘములన్నిటికి ఏమి బోధింపబడినదో వాటిని గూర్చి మనం తెలిసికోవాలి. యాకోబు 4:11, 12లో జీవము యొక్క ఆత్మ నియమమును గూర్చి మాట్లాడుచున్నాడు. ఈ నియమము క్రీస్తు ద్వారా బోధింపబడి బయలుపరచబడినది (1 యాకోబు 1:1-4; హెబ్రీ.10:16, 17 చూడండి). "మీ జీవమేపాటిది?" అను ప్రశ్నకు ఈ నియమం ప్రాథమికమైన జవాబును ఇస్తుంది.

కాబట్టి యాకోబు 4:11, 12ను మనమిలా దండాన్వయం (అర్థం చెప్పడం) చేయవచ్చును:

"ఎవడైనా, దేవుని స్వరూపమందు రూపింపబడి, దేవుని యొద్దనుండి వచ్చిన ఆత్మగల సహోదరునికి వ్యతిరేకముగా మాట్లాడి, అతనికి తీర్పుతీర్చిన యెడల, ఆ వ్యక్తి యొక్క ఆత్మ నియమాన్ని వివరించిన జీవనియమమును గూర్చి మనం తీర్పు తీరుస్తున్నాము. ఆ వ్యక్తిని సృష్టించిన వారము మనము కాదు; కాబట్టి, అతని/ ఆమె "ఆత్మ"ను గూర్చిన మన తీర్పు, మరియు అతని/ ఆమె 'ఆత్మ' యొక్క జీవితం ఏమిటి అని వివరించిన నియమమును గూర్చిన మన తీర్పు మానవ జ్ఞానముపై ఆధారపడి ఉంటుంది. "ధర్మశాస్త్రము" నిచ్చువాడు ఒకే ఒక్కడున్నాడు. "ఆయన ఒక్కడే తీర్పు తీర్చుటకు అర్హత కలిగినవాడు. మనము కాదు."

**సి. యాకోబు 4:7-12ను చర్చించుటకు ఆలోచనలు:**

1. ఈ వాక్య భాగములో దేవుడు, సాతాను చెరొక భాగమై యున్నారు. క్రైస్తవుల సహజ కోరికలకు సంబంధించి వారి పాత్రలను నీవెలా చూస్తావు?
2. 4:1-4లో యాకోబు వివరించిన సంఘ సభ్యులను 7-10 వచనాలు సూచిస్తున్నా యని మనం నమ్మితే: వారు "సత్యము నుండి తొలగిపోయిన" కొన్ని సాధ్యమైన మార్గముల జాబితా తయారు చేయుము. (యాకోబు 5:19).
3. "వ్యభిచారిణులారా," అను యాకోబు ప్రకటన లైంగిక దుర్నీతిని సూచించుట లేదని మనం నమ్మితే! యాకోబు 4:1-10లో ప్రదర్శింపబడిన దృశ్యం మొత్తానికి సంబంధించి ఇలా చెప్పడం ఎంత వరకు సబబైనదో వివరించుము.
   ఎ. ఐదవ వచనములోని "ఆత్మ" అను మాట క్రైస్తవులలో పరిశుద్ధాత్ముడు నివసిస్తాడను వాస్తవమును సూచించినట్లయితే, నీ వివరణలో ఇదెలా వాస్తవమవుతుంది?
   బి. "ఆత్మ" అను మాట మానవ ఆత్మను సూచించినట్లయితే, నీ వివరణలో ఇదెలా వాస్తవమవుతుంది?
4. తన్నుతాను తగ్గించుకొనుటకు నిరాకరించు వ్యక్తులకు కృపజూపించటం దేవునికి కష్టమెందుకు అవుతుంది?
5. ద్విమనస్కుడు "అడుగు విధానపు ప్రార్థన" ఎలా ప్రార్థిస్తాడో వివరించుము.
6. ఇతరులను నిందించటం భయంకరమైన, హేయమయిన పాపం ఎందుకవు తుంది?
7. నిరంతరం నిందించు వ్యక్తికి కోపము తీవ్రమైన సమస్య ఎందుకవుతుంది?
8. క్రైస్తవులు సాతానును చూడలేనప్పుడు, అతనిని ఎలా ఎదిరిస్తారు?
9. ఈ పాఠం కొరకైన వాక్య భాగములో ఏ నియమమును గూర్చి యాకోబు మాట్లా డెనో, దానిని వివరించుము.
10. వారి క్రియల మీద ఆధారపడి తీర్పు తీర్చక పోయినట్లయితే, ఒక వ్యక్తికి తీర్పు తీర్చటం పరిహాసం ఎందుకవుతుంది?